

# కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలి

వనపర్తి ప్రతినిధి, మే 17 ప్రభాతవార్త : వర్షాకాలం వచ్చేస్తుందని రైతులు కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిచి నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన వరికొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీలో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు. అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన తర్వాత సరైన తేమ, తాలు చూసి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఉందో కొనుగోలు కేంద్రంలోనే రైతుకు రశీదు ఇవ్వాలని అంతే తప్ప రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుకు వెళ్లారని ఆదేశించారు. మిల్లర్లు వారి మిల్లు వద్ద ఆగి ఉన్న లారీలను ఉదయంలోగా దించుకొని లారీలను పంపించాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ వద్ద ఒక్కొక్కరి దగ్గర 50 లారీలు ఉండాల్సి ఉండగా సరిపడ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వడ్లు మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తరుగు తీయడానికి ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులకు ఇబ్బందులు పెట్టడంతో లారీలు సకాలంలో అన్లోడ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన వడ్లకు ట్రక్ షీట్ నమోదు అయిన దానికి పొంతన లేదని స్పష్టం చేశారు. వరి కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్ష సమావేశానికి ఐకెపి, నిర్వాహకులు, పిఏసిఎస్ నిర్వాహకులు, ఏఈఒలు, కాంట్రాక్టర్లు అందరూ రాకుండా కొందరే రావడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ గత సంవత్సరం రబీ సీజన్‌లో కొన్న ధాన్యం కంటే ఈసారి రెండు మూడింతలు ఎక్కువ ధాన్యం కొన్నప్పటికి ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అందుకు కారణం ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం లారీలు పెట్టకపోవడమే అని అదే విధంగా మిల్లర్లు తరుగు పేరుతో వడ్లు దించుకోకపోవడమే అని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు -మిగతా4లో..

- కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిసి నష్టపోకుండా చూడాలి
- ట్రాన్స్‌పోర్ట్ అధికారి సహకారంతో 500 లారీలు
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశానికి హాజరైన రైతులు, వివిధ శాఖల అధికారులు

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

## ధాన్యం సేకరణలో జాప్యం వద్దు



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

- ◆ ధాన్యాన్ని కొనుగోలు చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి
- ◆ నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి

బిజినేపల్లి, మే17 ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, జాప్యం చేస్తే సహించేది లేదని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి హెచ్చరించారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్, సివిల్ సప్లయ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేశారో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు సంబంధించి రైతుల ఇబ్బందులనుఅడిగి తెలుసుకున్నారు. ధాన్యానికి సంబంధించిన డబ్బులు కూడా ఎప్పటికప్పుడు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నామని అధికారులు చెప్పారు. మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకొనేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యానికి తరుగు పేరిట కోత విధిస్తే సంబంధిత రైస్ మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ఇంఛార్జిలు రైతులను ఇబ్బంది పెట్టకుండా తెచ్చిన వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే కారుకొండలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్య సేకరణ చేపట్టాలన్నారు. ముమ్మాయిపల్లి గ్రామంలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతాంగానికి అవసరమైన టార్పాల్లిన్లు, గన్ని బ్యాగులు అవసరమైనంత మేర తెప్పించేలా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. రైతాంగానికి ఎక్కడ ఇబ్బందులు -మిగతా3లో..

## పదేండ్లలో గోపన్‌పల్లికి చేసింది శూన్యం

- ◆ గ్రామ చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది..
- ◆ గోపన్‌పల్లి గ్రామానికే 2.89 కోట్ల రుణమాఫీ చేశాం
- ◆ రూ.కోటీ 18లక్షల బోనస్ ఇచ్చాం..
- ◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి



స్ప్రింక్లర్లు, జీనుగవిత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, మే 17, ప్రభాతవార్త: చెంతనే కోయిల్‌సాగర్‌కు నీళ్లు పోతున్నా కనీసం గోపన్‌పల్లి గ్రామ చెరువుకు గత పదేండ్లలో నీళ్లివ్వని పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే జి మధుసూదన్‌రడ్డి గత ప్రభుత్వంపై మండిపడ్డారు. దేవరకద్ర నియోజకవర్గం మండలంలోని గోపన్ పల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద పలు గ్రామాల రైతులకు జీనుగ విత్తనాలు, స్ప్రింక్లర్స్ పంపిణీ చేసి, గ్రామంలో సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గోపాన్ పల్లి గ్రామం మీదుగా కెనాల్ ద్వారా కోయిల్ సాగర్ నీళ్లు పోతున్న గోపాన్ పల్లి గ్రామ చెరువులకు చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో, ఎమ్మెల్యే స్పందించి గత పదేళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గోపాన్ పల్లి గ్రామ చెరువుకు నీళ్లు తీసుకురాక పోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత పదేళ్లు బిఆర్ఎస్ నాయకులు గోపాన్ పల్లి గ్రామానికి చేసిందేమి లేదన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గ్రామ చెరువులకు నీళ్లు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఒక్క గోపన్ పల్లి గ్రామంలోనే 395 మంది రైతులకు రూ.2 కోట్ల 89 లక్షల రుణమాఫీ చేశామని, గత సీజన్‌లో బోనస్ కింద రైతులకు రూ.కోటి 18లక్షలు వారి అకౌంట్లో వేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సీజన్ లో గోపన్ పల్లిలో ఇప్పటికే 35700 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో రైతుల అకౌంట్స్ లో డబ్బులు వేశామని, త్వరలో బోనస్ డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎగ్గొట్టిందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

- అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- మే 19న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 17 ప్రభాతవార్త: గిరిపుత్రుల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం యొక్క ఏర్పాట్లను అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యవేక్షించారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మే 19న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బహిరంగ సభ, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు, ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్లను, హెలిపాడు నిర్మాణ పనులను, మీడియా పాయింట్ ఏర్పాట్లు, భారీ కెడింగ్, బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు. మాచారం గ్రామం నుండి ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించే వరకు గల రహదారి, భారీ కెడింగ్ పనులను, పైలెట్ ప్రాజెక్టు యొక్క పైలాన్ నిర్మాణ పనులను, పథకాన్ని ప్రారంభించే వేదిక పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అత్యంత పకడ్బందీగా బందోబస్తును నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోటు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గిరిజనుల జీవితాల్లో ఆనందం నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు అనేక పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోంది. గిరిజనుల సామాజిక, ఆర్థికస్థితిని మెరుగుపరచేందుకు రైతులకోసం భూసం వృద్ధి, ఉద్యానవన అభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, సాగులో ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టడం వంటి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం భాగంగా ఆర్ఓఎఫ్ఆర్ భూములను లబ్ధిదారులకు మంజూరు చేయడం, ఆ భూముల్లో వాణిజ్య పంటలుగా పండే పండ్ల -మిగతా4లో..

## శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

- 20 నుంచి రెండో విడత శిక్షణ తరగతులు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌గర్ బ్యూరో, మే17 ప్రభాతవార్త: వృత్తి నైపుణ్యం పెంపుదలకై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. ఈనెల 13నుండి జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆమె మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జెపిఎన్ఈఎస్ భవనంలో ఇస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ భవనంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రిసోర్స్ పర్సన్లకు, అలాగే జిల్లాలోని -మిగతా4లో..

## నకిలీ విత్తనాలను అరికట్టే బాధ్యత డీలర్లపై ఉన్నది

గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





వ్యవసాయ, పోలీస్ అధికారులతో పాటు జిల్లా అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 17, ప్రభాతవార్త: జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లపై ఉన్నదని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో డీలర్లకుఈపోస్ -మిగతా4లో..



## కొడంగల్‌పై ఉన్న ప్రేమ కల్వకుర్తిపై లేదెందుకు..?

- ఏడాది దాటిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టమట్టి తీయలే
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

3



డీఎస్పీ ఆఫీస్ పునః ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ,కలెక్టర్ , ఎస్పి

3

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పోలీసు వ్యవస్థ

■ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**మానవపాడు, మే17 ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలంపూర్ సివిల్ కోర్టు జడ్జిమిథున్ తేజ అన్నారు. అలంపూర్ సివిల్ కోర్టు పరిధిలోని మానవపాడు మండలం మద్దూరు గ్రామంలో శనివారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అలంపూర్ సివిల్ కోర్టు జడ్జి మిథున్‌తేజ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు, భూ క్రయ విక్రయాలు, సంబంధించి కచ్చితంగా లిఖిత పూర్వక పత్రాలు కలిగి ఉండాలన్నారు. రైతులు ఏదైనా విత్తనాలు, ఎరువులు ఖరీదు చేసినప్పుడు సంబంధిత దుకాణం నుండి ఖచ్చితంగా రసీదు పొందవలేనని అన్నారు. వస్తువుల్లో నాణ్యత లేకపో యినా ఏదైనానష్టం వాటిల్లిన రసీదుఉంటే న్యాయపరంగా లబ్ధి పొందే అవకాశం ఉంటుంద‌న్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకూడదని, బాల్యవివాహాలను నిర్మూలించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గవ్వల శ్రీనివాసులు సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి ,మధు, గజేంద్ర గౌడ్ ,వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో జీనుగ విత్తనాలు

**చిన్నచింతకుంట, మే17 ప్రభాతవార్త:** వరి సాగు చేసే పొలాలను సారవంతం చేసేందుకు జీను విత్తనాలు ఎంతో ఉపయోగపడతాయి. అలాంటి జీనుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఆగ్రో సేవా కేంద్రం 2లో జీనుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో అగ్రో సేవ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. 30 కేజీల జీనుగ విత్తనాల బస్తా ధర రూ.2138 చెల్లించి తీసుకోవాలని మండల రైతులను ఏవో కోరారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న డిగ్రీ పరీక్షలు



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ప్రరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ

**మహబూబ్‌నగర్ మే 17 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదర్శ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ తనిఖీ చేశారు. శనివారం ఉదయం జరిగిన 6వ సెమ్ పరీక్షలో 8450 మందికి గాను 8195 మంది విద్యార్థులు హాజరయ్యారని, 253 విద్యార్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన ॥ సెమ్ పరీక్షలో 10106 మందికి గాను 8965 మంది హాజరయ్యారని, 573 మంది విద్యార్థులు గైహాజరయ్యారని పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం డబ్బులు అందక అన్నదాతల అవస్థలు

◆ మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి

**మక్తల్, మే17 ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో నారాయణపేట జిల్లా పౌరసరఫ రాల శాఖ అధికారులు పూర్తిగా నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని, అధికారుల అలసత్వంతో మక్తల్ మండలంలోని అన్నదాతలు అవస్థలు పడుతున్నారని మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వేలాది మంది రైతుల నుంచి వడ్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే ఇక్కడి వడ్ల కొనుగోలు కేంద్రాల నుంచి జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లిలోని ఎస్ఆర్‌టి రైస్ మిల్లుకు ఐకెపి అధికారులు ట్రక్కు చిట్టీలను రాసి దాదాపు 40 లారీల వడ్లను పంపడం జరిగిందన్నారు. అయితే ఆ వడ్లను పంపినప్పటికీ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల నుంచి మిల్లు యాజమాన్యానికి ఓపిఎంఎస్ జారీ చేయకపోవడంతో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో వడ్లకు సంబంధించిన డబ్బులు జమ కాలేదన్నారు. వడ్లను విక్రయించి దాదాపు 20 రోజులు గడుస్తు న్నప్పటికీ డబ్బులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నదాతలకు తక్షణమే డబ్బు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు.

## ఇసుక తయారీ ఫిల్టర్ల ధ్వంసం



ఇసుక ఫిల్టర్‌లను ధ్వంసం చేస్తున్న అధికారులు

**బిజినేపల్లి, మే17 ప్రభాతవార్త:** లట్టుపల్లి పరిధిలోని మీట్యతాండ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక ఫిల్టర్ తయారీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ కె. శ్రీనివాస్ తెలిపారు. ఫిల్టర్ ఇసుకతో వ్యాపారం చేసి సొమ్ము చేసుకుంటున్న తయారీ కేంద్రాలపై తహసిల్దార్ ఫిర్యాదు మేరకు దాడులు జరిపి ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వివరించారు. తయారీ కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ఫిల్టర్ ఇసుకను సీజ్ చేసి రెవెన్యూ సిబ్బందికి అప్పజెప్పినట్లు వివరించారు. అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారు చేసే కేంద్రాల వివరాలను సమాచారం అందించి పోలీసులు సహకరించాలని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఆన్లైన్ కేంద్రాల ద్వారా ఇసుకను లబ్ధిదారులు కొనుగోలు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.

## గండిడ్ తహసీల్దార్ జి. నాగలక్ష్మి బదిలీ



బదిలీ అయిన తహసీల్దార్ నాగలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

**గండిడ్, మే17 ప్రభాతవార్త:** గండిఢ్ మండల తాసిల్దార్‌గా పనిచేస్తున్న జి. నాగలక్ష్మి ్మ నారాయ ణపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. తాసిల్దారుగా 18 నెలలుగా గండిడ్ మండల ప్రజలకు అందు బాటులో ఉంటు సేవలు అందించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన తహసిల్దార్ నాగలక్ష్మి ్మ కి శనివారం ఎంపీడీవో దేవన్న, డిప్యూటీ తాసిల్దార్ మాధవి లతోపాటు మండలంలోని వివిధ ప్రభు త్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది శాలువాలతో, పూలమాలలతో సన్మాని ంచారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, మండల డిప్యూటీ తాసిల్దార్ మాధవిలు మాట్లాడుతూ తాసిల్దారుగా నాగలక్ష్మి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించే అధికారులను ఆ ప్రాంత ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన తహసి ల్దార్ నాగలక్ష్మి ్మ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తున్న సమ యంలో ఎవరికైనా నావల్ల ఇబ్బందులు కలిగి ఉంటే క్షమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐయాసిన్ బేగ్, సీనియర్ అసిస్టెంట్ అనిరుద్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గోపాల్, రామచంద్రయ్య, సత్తయ్య, రుక్మిణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మక్తల్, మే 17 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయంకు సంబంధించిన చెక్కులను శనివారం స్థానిక ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల పాలైన నిరుపేదలకు తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం సమకూర్చిన ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కట్ట సురేష్, శంషుద్దీన్, గడ్డం నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం

◆ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, మే 17,ప్రభాతవార్త:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరించు కోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఉపాధ్యాయులకు తెలి పారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠ శాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లా స్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం 2025 లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపా ధ్యాయులు నిత్య విద్యార్థిగా తనను తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవు తుందని అన్నారు. సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, వాటిని పాఠ శాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) బోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా ఏఐ ఆధారిత పద్ధతులను ప్రభావవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో సంభాషించి వారి బలహీనతలను గమనించి, అవసరమైన మార్గ దర్శనం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలు, సంభాషణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పదవ తరగతి ఫలి తాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 26వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. గత సంవ త్సరం 81.38 తో 32వ స్థానంలో ఉన్న జిల్లా, ఈ ఏడాది 10.36 శాతం అభివృద్ధితో 26వ స్థానానికి చేరడం గర్వకారణమని తెలి పారు. ఈ విజయంలో పాత్రవహించిన ఉపాధ్యాయులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. అనంతరం కలెక్టర్ సెల్ఫీ స్టాండ్ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని, ప్రధానోపాధ్యాయులు వెంకట్ నర్సయ్య, కో ఆర్డినేటర్ ఎస్తర్ రాణి, స్కూల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

◆ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



విద్యాశాఖ అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల, మే 17,ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శనివారం తమ ఛాంబర్ నందు ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ, ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని వివరించారు. సప్లిమెంటరీ పరీక్షలకు 3,421 మంది విద్యార్థులు (ఫస్ట్ ఇయర్: 2,248, సెకండ్ ఇయర్: 1,173) హాజరవుతారని, ఇందుకు అవసరమైన 11 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా సౌలభ్యం కల్పించేం దుకు ఆర్టీసీ బస్సులు నడపాలంటూ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్షల సమ యంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు

**గద్వాల, మే 17,ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా కుర్వపల్లి, గద్వాల రైతుల కొరకు ఉద్దేశించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బి శ్రీనివాసులు మరియు లక్ష్మణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం మరియు రైతుల చట్టాలను, సీడ్ చట్టాలను రైతులకు వివరించారు. రైతులు విత్తనాలు ఏ సమ యంలో కచ్చితంగా రసీదును అడిగి తీసుకోవాల్సిందిగా కోరారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను మందులను కొనుగోలు చేయాలని చెప్పారు. పట్టణంలో నకిలీ విత్తనాల విషయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రైతులకు ఏమైనా చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 15100కు గాని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థటోల్ ఫ్రీ నెంబర్ 08546272677 కు ఫిర్యాదు చేయగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీమతి గాయత్రిగౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బి.శ్రీనివా సులు, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

◆ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్




మాట్లాడుతున్న వెంకట్ యాదవ్

**మహబూబ్‌నగర్, మే 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం ప్రకారం కుల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంకులగణన చేసినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తూనే 42 శాతం రిజర్వేషన్లని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఆర్థిక సామాజిక రాజకీయ సర్వేలో యాదవులు 12 ఉన్నారని తేలిందని రిజర్వేషన్ ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా వెంటనే రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగాఎన్నికైన రమేష్‌యాదవ్‌ను, జిల్లా ఉద్యో గుల సంఘం జేఏసీ కో కన్వీనర్‌గా నియమించబడ్డ జుర్రు నారా యణ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ శాలువతో సన్మానించారు. సమావేశంలో యదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని బాలు యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు అంజన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, యాదవ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మహబూబ్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షులు రమేష్ యాదవ్, విద్యావంతుల వేదిక దేవరకద్ర నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్, విద్యావంతుల వేదిక వనపర్తి బాధ్యులు రవికుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మహబూబ్‌నగర్ గ్రామీణ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి పోరాడితేనే దేనినైనా సాధించవచ్చు

డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్



కాలనీలోని సమస్యల గురించి చర్చించుకుంటున్న కమిటీ సభ్యులు

**వనపర్తి రూరల్, మే 17 ప్రభాతవార్త:** అందరం కలిసి మెలిసి ఉండి పోరాడితేనే దేనినైనా సాధించవచ్చని డబుల్ బెడ్రూం కాలనీ అసోసి యేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని సర్దార్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎన్నో సమస్యలు ఉండేవని, ఐకమత్యంతో పోరాడి ఒక్కొక్కటి సాధించుకుంటూ వస్తు న్నామన్నారు. కాలనీలో వీధిలైట్లు, సీసీ రోడ్లు సాధించుకున్నామని, మంచినీటి సమస్యను కొంతమేరకు పరిష్కరించుకున్నామని ఆయన చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించుకొని రాష్ట్రం లోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, సమావేశాలు నిర్వహించు కునేందుకు కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా కాలనీవాసులు అసోసి యేషన్‌కు మద్దతు తెలిపి సమస్యల పరిష్కారం కోసం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, గద్వాల సాయిలీల, నిరంజన్, ఎండి. జమీర్, విష్ణు సాగర్, ఎండి. అన్వర్, తిరుపతయ్య, సుధాకర్‌రెడ్డి, మోహన్, బి. వెంకటేష్, జమ్ములమ్మ, లక్ష్మిదేవమ్మ, సురేంద్రబాబు, వినోద్, కాలనీ వాసులు శత్రునాయక్, రవికుమార్ చారి, మోషిన్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**నవాబ్‌పేట, మే 17 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మండల పరిధిలోని పోమాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో పోమల్ గ్రామానికి చెందిన పిడుగు శివయ్యకీ రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. చెక్కు అందజేసిన వారిలో నవాబ్ పేట మండల్ కాంగ్రెస్ పార్టి నాయకులు పోమాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్ నర్సింలు శ్రీహరి ప్రేమ్ కుమార్ మరియు గ్రామ కార్యకర్తలు ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదోడికి బాసటగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి తదితరులు రుణపడి ఉంటారని తెలియజేస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలరించిన పౌరాణిక ప్రదర్శన



**మానవపాడు, మే 17 ప్రభాతవార్త:** మానవపాడు మండల కేంద్రానికి చెందిన రంగస్థలం కళాకారుడు దివంగత శివరామ నాయుడు జ్ఞాపకార్థం మండల కేంద్రానికి చెందిన మాధవస్వామి నాట్య కళామండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనను సహచర కళాకారులు ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ప్రదర్శనలో భాగంగా పంచమాంకములులోని మొదటి అంకం పడకసీనులో భాగంగా కృష్ణుడుగా రామకృష్ణ, దుర్యోధ నుడుగా రామనాథరెడ్డి, అర్జునుడుగా దస్తగిరి తమ కళా నైపు ణ్యంతో ప్రేక్షకులను అలరించారు. అయితే ఏపీలోని, ఎమ్మిగ నూరు, అనంతపురం జిల్లా ప్రాంతం నుంచి వచ్చిన నాటక కళాకారులు తమ నాటక అభినయంతో ప్రేక్షకులను అలరిం చారు. ఈ నాటక ప్రదర్శనను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం కమిటీ నాయకులు శేఖర్‌రెడ్డి అయ్యన్న, గొల్లవెంకట్ రాముడు, కళాకారులు శంకరన్న నాయుడు, జగ్గుల ఆశన్న, నాగరాజు రాము, కురుమన్న, వెంకట్ రాముడు, శాలన్న తదితరులు పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



లయన్స్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, మే 17 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సత్య ఆంజనేయులును శనివారం సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సాయిజ్యోతి ఉన్నత పాఠశాల ఆవరణ లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం సందర్శనకు వచ్చిన సత్య ఆంజనేయులును సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో క్రీడాకారులు పూలమాలలు, శాలువాల తో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్య క్రమంలో కోచ్ రమేష్ కుమార్, క్రీడాకారులు వెంకటేష్, గౌతమ్, మహేశ్వరి, సమత, అంజలి, దీక్ష, మల్లీశ్వరి, ఆకాంక్ష, కీర్తి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ



దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో "ఆర్ట్ ఆఫ్ గివింగ్" పేరుతో స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వవృద్ధ ఆశ్రమంలో దుప్పట్లు, నిత్యావసర సరు కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. "నైబర్ గుడ్" అనే నినాదంతో ప్రొఫెసర్ అచ్యుత్ సమంత పిలుపుమేరకు తెలం గాణ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరడం తో సేవా కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తిలో వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లా డుతూ సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం మా బాధ్యత అని ప్రతి ఒక్కరిలో సామాజిక సేవను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తామని, యువత సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుంది అని కోరారు. కార్యక్రమంలో సేవ బృందం సభ్యులు లక్ష్మినరసింహ, మణిదీప్, ధనుష్, అభిరామ్, వంశీ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ

**వెల్దండ, మే 17 ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు సమయ పాలన పాటించాలని ఏపీఓ ఈశ్వర్‌జీ అన్నారు. మండలంలోని రాచూరు గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న వాల్ కట్టల పనులను పర్యవేక్షించారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల లోపు పనులు చేయాలని, కొలతల ప్రకారం రూ.300లు వచ్చే విధంగా పనిచేయాలని, పనులను ఒక్కొక్కరికి బదులు మరొకరు చేయ కూడదని కూలీలకు సూచించారు.



పనులను పర్యవేక్షిస్తున్న ఏపీఓ ఈశ్వర్‌జీ

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పోలీసు వ్యవస్థ

■వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మే17 ప్రభాతవార్త:** నేరాలు, దొంగతనాలు ఇతరత్రా సంఘ వ్యతిరేక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అణిచివేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పోలీసు వ్యవస్థ వ్యవహరించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో డిఎస్పీ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మర్రికుంటలోని ఒక అద్దె భవనంలో కొనసాగే డిఎస్పి కార్యాలయం నేడు వనపర్తి ఆర్డిఓ కార్యాలయం పక్కన గల డిఎస్పీ కార్యాలయ సొంత భవనాన్ని పునరుద్ధరించుకొని పునః ప్రారంభించుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలని



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



డీఎస్పీ ఆఫీస్ పునః ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్

అందుకు తను అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. వనపర్తి పట్టణంలో, వనపర్తి మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తనవంతుగా రూ. 20 లక్షలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.వనపర్తి పట్టణంతోపాటు పెబ్బేర్‌లో మరో సర్కిల్ కార్యాలయం, వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు కొత్తకోట వనపర్తి సిఐలు,ఎస్సైలు వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యువత ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సాధించాలి..**

యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగ పరుచుకుంటూనే స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం జంగిడి పురంలో పామిరెడ్డిపల్లి గ్రామ యువకుడు పానుగంటి భాస్కర్ ఏర్పాటు చేసుకున్న "టీ స్టాల్"ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వయం ఉపాధిపై దృష్టి సారించి సన్మార్గంలో నడిస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్న భాస్కర్‌తో పాటు పలువురు యువకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, లక్కాకుల సతీష్, పామిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, తిక్కన్న, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మీనాక్షి ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే...**

వనపర్తి పట్టణం గంజి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్‌ను శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వహకురాలు శ్రావ్యతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి డయాబెటిక్ ఆసుపత్రిగా దీనిని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మీనాక్షి హాస్పిటల్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే

## కర్ణాటక బస్సు కమాండర్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి

**నారాయణపేట,మే 17 ప్రభాతవార్త:** నారాయణపేట మండల పరిధిలో గల ఏక్లాస్‌పూర్ గ్రామ శివార్లు నారాయణపేట నుంచి గుర్మిట్కాల్ వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు గుర్మిట్కాల్ నుంచి నారాయణపేట వైపు వస్తున్న కమాండర్ జీపు ఢీకొనడంతో కమాండర్‌లో ప్రయాణిస్తున్న సిపురానికి చెందిన భీమరాయ అనంతమ్మ (55) నారాయణపేట పట్టణం కుమ్మరి వీధికి చెందిన పది సంవత్సరాల వయసు గల శిరీష అనే అమ్మాయి చనిపోవడం జరిగింది. అదేవిధంగా అందులో ప్రయాణిస్తున్న కుమ్మరిఊషన్న(35) సంవత్సరాలు జీపు డ్రైవర్ చిన్న మల్లికార్జున్ అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు కోటగిరి నరసింహాలకు కోటగిరి శరణమ్మ, కుమ్మరి బాలకృష్ణలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతదేహాలను నారాయణపేట ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఈ విషయంపై నారాయణపేట టౌన్ ఎస్సైలు వెంకటేశ్వర్లు, రేవతి ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగింది. కర్ణాటక బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.



## రైలు ఢీకొని వ్యక్తి మృతి



రైలు ఢీకొని మృతి చెందిన వ్యక్తి

**దేవరకద్ర, మే 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ వద్ద తన ఉన్న తన అత్తగారింటికి వెలుతూ రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన బాదేపల్లె ఆంజనేయులు (52) మృతి చెందాడు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఇతనికి చెవులు సరిగా వినపడవని ఇద్దరు మగ పిల్లలు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## నేడు మహబూబ్‌నగర్‌లో తిరంగా ర్యాలీ

● ర్యాలీని జయప్రదం చేయండి ● పాలమూరు ప్రజలకు ఎంపీ డీకే అరుణమ్మ పిలుపు



**మహబూబ్‌నగర్ మే 17, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో నేటి సాయంత్రం 4:30గంటలకు నిర్వహించే తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ పిలుపునిచ్చారు.ఆపరేషన్ సింధూర్‌లో సైనికుల సమరస్ఫూర్యాన్ని సమరిస్తూ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లోనిపహల్గాంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడికి ప్రతికారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్రం చేపట్టిన ఆపరేషన్ విజయవంతమై నందుకు సైనికులకు సంఘీభావంగా ఈ తిరంగా ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. పాలమూరులో తిరంగా ర్యాలీ స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్ వరకు సాగనున్నది. దేశ సమైక్యతను చాటేలా మనకోసం అహర్నిశలు ప్రాణాలు ఫణంగాపెట్టి పోరాడుతున్నఆ సైనికులకు సాహసోపేత చర్యలకు మద్దతిద్దాం తిరంగా ర్యాలీని జయప్రదం చేద్దామన్నారు.

## అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

● జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కలెక్టర్ విజయేంద్ర బోయి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే17 ప్రభాతవార్త:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టిజి ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.టి ప్రైడ్ ద్వారా,షెడ్యూల్డ్ తెగల వారికి 4 మందికి ట్రాన్స్పోర్ట్ సెక్టార్ కిందవాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీలో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్, టిజి ఐఐసి డిడి గణేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పకుండా పాటించాలి : సిఐ

**నారాయణపేట, మే 17 ప్రభాతవార్త:** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఉదయం నారాయణపేట పోలీస్టేషన్లో వదశాలలకు చెందిన ఆర్గనైజర్లతో సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శివశంకర్ మాట్లాడుతూ. ప్రజలంతా బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపు కోవాలని తెలిపారు.గోవులను అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరు గుతుందని తెలిపారు.బక్రీద్ పండగ రోజు గొర్రెలను కోసేవారువాటి చెత్తను,కళేబారాలను పరిస రాలకుదూరంగా వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు సహకరించాలని సూచిం చారు.అలాగే ఆవులను, చిన్న లేగ దూడలను కోయరాదని తెలిపారు. ఒకవేళ ఆవులను కోస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వదశాలలో జంతువు లను వధించాలంటే వెటర్నరీ డాక్టర్ పర్మిషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే గోవులను అక్రమ రవాణా చేయ రాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రేవతి, వదశాలకు చెందిన ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ శివశంకర్

## చిన్నారులు బాలకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



**నారాయణపేట టౌన్, మే17 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రభుత్వం చిన్నారుల కొరకు వేసవి సెలవులను వృధా చేయకుండ తమకు నచ్చిన సాంప్రదాయ కళలు నేర్చుకునేందుకుబాలకేంద్రాలను ఏర్పాటు చేసిందని చిన్నారులు బాలకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరిం టెండెంట్ మహిపాల్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం5గం.ల నుండి 7గం.ల వరకు క్రీడామైదానంలో గల బాలకేంద్రంలో భరత నాట్యం, సితార్ డమ్స్,కీబోర్డ్ రిధం ప్యాడ్ గాత్రం అంశాలలో 41రోజుల పాటుశిక్షణ ఇవ్వబడుతుందని ఆసక్తిగల చిన్నారులు అడ్మిషన్స్ పొందాలన్నారు.

## ధాన్యం సేకరణలో జాప్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

కలిగించినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఎం సివిల్ సప్లై రాజేందర్, డీసీఎస్ఓ హైదర్ అలీ, డిటిఎస్ఓ రాఘవేందర్, తహసిల్దార్ శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపెడతాం

● దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, మే17 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి శనివారం నాడు మధ్యాహ్నం సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు దొమ్మటి సాంబయ్య, భాస్కర్ యాదవ్, టీపీ సీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఈ సందర్భంగా భారీగా విచ్చేసిన కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసిన ఒక్క పిలుపుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తి, ఇదే ఉత్సాహంతో, ఇదే పట్టుదలతో స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగి జయకేతనం ఎగురవేద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్తే, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవన్నారు, రాబోయే జూన్ నెల చివరి వారంలో లేదా జూలై నెల మొదటి వారంలో స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని తెలియజేశారు, పార్టీ కోసం కష్టపడ్డ వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం లభిస్తుందని తెలియజేశారు, టికెట్ ఎవరికీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు, పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో పదవులు వరిస్తాయని తెలిపారు. అనంతరం టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ పార్టీ నిర్మాణమే అన్నింటికంటే ముఖ్యమని,పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌ను గ్రామస్థాయి, బూత్ తీసుకెళ్లాలని లక్ష్యం.



మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం:** నేటి విస్తృత స్థాయి సమావేశం యొక్క ఉద్దేశమని పేర్కొన్నారు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బ్లాక్, మండల, గ్రామపార్టీ అధ్యక్ష పదవులకు దరఖాస్తుచేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవర కద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప, దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజన్‌రెడ్డి కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ఏడు మండలాలకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు ఆయాగ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొడంగల్‌పై ఉన్న ప్రేమ కల్వకుర్తిపై లేదెందుకు..?

● ఏడాది దాటిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తట్ట మట్టి తీయలే

● కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి, మే 17 ప్రభాతవార్త:** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తిని అభివృద్ధి చేస్తామని చెప్పి నేడు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరిస్తున్నాయని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్వకుర్తికి తాను రెండో ఎమ్మెల్యేనని ప్రకటించిన విషయాన్ని మరిచి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంపై సవతి ప్రేమ చూపిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కానీ కొడంగల్‌కు మెడికల్ కళాశాల పారిశ్రామిక వాడల ఏర్పాటు, నారాయణపేట ఆ ప్రాంతానికి సంబంధించి సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతనిస్తూ కల్వకుర్తిని విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తట్టమన్నైనా తీసిన పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీనీ దుయ్యబట్టారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి స్వర్గీయ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి పేరు పెట్టి ఆయన పేరును అభాసపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని పేర్కొంటూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తే 12: 50 లక్షల రాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇవన్నీ ఆర్భాటాలు తప్పితే అభివృద్ధిలో చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వమిచ్చిన జీవోలకు పనులకు శంకుస్థాపనలు చేశారే తప్పితే కొత్తగా చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయిందని గుర్తుచేశారు. నియోజకవర్గానికి 4జాతీయ రహదారులు ఉన్నాయని, ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి ట్రామా కేర్ సెంటర్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనస్వగ్రామమైన కొండారెడ్డిపల్లి అభివృద్ధికి చూపుతున్న చొరవ కల్వకుర్తి ప్రాంతంపై చూపాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మెడికల్ కళాశాల పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలో వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు కల్వకుర్తి నుంచి ప్రారంభమైందని గుర్తు చేస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.ఈనెల 19న జిల్లా పర్యటన సందర్భంగా ఈ ప్రాంతానికి వస్తున్న సందర్భంలో నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులకు తగిన ప్రాధాన్యతనియాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు పుట్ట రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ షహీద్, మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, సూర్యలత కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్,మాజీ కౌన్సిలర్ మనోహర్‌రెడ్డి ,మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు ,శ్రీధర్ కురుమ, తదితరులున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ప్రతి పౌరుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలి

రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా

**గద్వాల,మే 17,ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశ రక్షణకు సిద్దంగా ఉండాలని మైనారిటీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా అన్నారు.బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం గద్వాల పట్టణంలోని గద్వాల కోట నుండి పాత బస్టాండ్, క్రిష్ణ వేణి చౌక్, రాజీవ్ మార్గ్, వైఎస్సార్ చౌక్, జాతీయ జెండాలతో ఆపరేషన్ సిందూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా మాట్లాడుతూదేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలిన ప్రతి జవాన్కు భారతీయులు రుణపడి ఉన్నాం న్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా,ఉగ్రవాదాన్ని రూపుమాపడంలో భారత ప్రధాని మోదీ ప్రవర్తించిన తీరును నేడు ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు.ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు.ఎన్డీఏ ప్రభుత్వానికి దేశరక్షణే మొదటి ప్రాధాన్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,మాజీ చైర్మన్ అక్కల రమా సాయి బాబా,అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,హిందు సంఘం నాయకులు రాఘవేంద్ర రావు, బ్రమ్మన, రత్న సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

## సాహితీ సత్యంకు పలువురి అభినందనలు

**భూత్పూర్,మే 17,ప్రభాతవార్త:** సాహితీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సత్యనారాయణ(సత్యం) దంపతుల్ని శనివారం వారి పెళ్లిరోజును పురస్కరించుకుని పలువురు నేతలు అభినందనలు తెలిపారు.డాక్టర్ సద్యం దంపతుల్ని అభినందించి,పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపినవారిలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బి లక్ష్మణ్ ముదిరాజ్,పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఇండియా వాలీబాల్ జట్టులోకి ఎంపికైన పి.అనన్య శ్రీ

**మక్తల్ టౌన్, మే17 ప్రభాతవార్త:** మక్తల్ పట్టనానికి చెందిన పి. అనన్య శ్రీవాలీబాల్ క్రీడలో తన అసమాన ప్రతిభ కనబరు స్తుంది. ఆమె తల్లిదండ్రులు రాయికోడ్ పి.ఆనంద్ వర లక్ష్మిల ప్రోత్సహంతో, కోచ్ శిక్షణలో రాణిస్తుంది. పి.అనన్య శ్రీకేరళ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం విశేషం. దేశంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత యిచ్చే కేరళ రాష్ట్రంలో పోటీ ఎక్కువ ఉన్న పటికీ తన ప్రతిభతో ఆ రాష్ట్ర జట్టుకి ఎంపికై సంచలనం సృష్టిం చిన ఆణిముత్యం. ఇదివరకు పి. అనన్య శ్రీ వాలీబాల్‌లో విశేషంగారాణిస్తూ యుత్‌నేషల్‌లో,సీనియర్ నేషనల్‌లో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభ చాటుతూ ప్రస్తుతం మహారాష్ట్ర పూణె పట్టణంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం సీనియర్ నేషనల్ ఇండియా జట్టులో క్యాంపాస్ సెలక్షన్ ఐన గుజరాత్ రాష్ట్రం గాంది నగర్‌లో సాయి అకాడమీలో శిక్షణ పొందుతూ తెలంగాణ రాష్ట్రం నుండి ఇండియా జట్టులోకి క్యాంపస్ సెలక్షన్ ఐనందున ఆమె ఆమె తల్లీతండ్రులు, పలువురు అభినందనలు తెలుపుతున్నారు.



జట్టులోకి ఎంపికైన అనన్య శ్రీ

## పేటలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రారంభోత్సవం



**నారాయణపేట టౌన్, మే17 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం పాత బస్టాండ్ సమీపంలో శనివారం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఈప్రాంత పరిసరాల ప్రజలకుఅనుగుణంగా అకౌంట్లు డిపాజిట్లు లోన్‌తోపాటు గోల్డ్‌లోన్ సదుపాయం కలదని అన్నారు. జిల్లా ప్రజలు ఈ బ్యాంకు సేవలు వినియోగించుకోగల రని కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు విష్ణు, గట్టు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## నల్లగుట్ట తండాలో యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా..

● పుట్టగొడుగుల్లా ఇసుక ఫిల్టర్లు

● నల్లగుట్ట చెర్వును తోడేస్తున్న ఇసుకాసురులు



నల్లగుట్టతండాలో అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్న ఓ ఇసుక ఫిల్టర్ స్థావరం

**భూత్పూర్,మే 17,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లో ఇసుక అక్రమ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా వెలుగుతోంది.అక్రమార్కులు ఓ వైపు గుట్టల్ని పిండిచేసి నేలమట్టం చేస్తూ మట్టిని తోడేస్తూ లక్షలు గడిస్తుంటే,మరోవైపు ఇసుకాసురులు వాగులు,వంకలు,చెర్వుల్ని తోడేస్తూ మట్టి,ఇసుక ఫిల్టర్లనేర్పాటు చేసుకుని పిల్టర్ ఇసుకను ట్రాక్టర్లు,టిప్పర్ల ద్వారా గుట్టుచప్పుడుకాకుండా రాత్రిళ్లా అక్రమంగా రవాణా చేస్తు లక్షలు గడిస్తున్నా పట్టింకోవడంలేదన్న ఆరోపణలు స్థానికుల నుంచి బాహాటంగావినవస్తున్నాయి.ముఖ్యంగా నల్లగుట్టతండాలో కొందరు తమ పొలాల్లో నీటి వనరుల్ని ఏర్పాటు చేసుకుని మోటార్లు భిగించుకుని యధేచ్చగా ఫిల్టర్లనేర్పాటు చేసుకుని ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే అధికారులకు చీమకుట్టినట్లు యినా లేదని పలువురు విమర్శిస్తున్నారు.తండా పరిసర ప్రాంతాలలో దాదాపుగా పదుల సంఖ్యలో ఇసుక ఫిల్టర్లు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.కొందరు స్థానిక నేతల అండదండలతో బాహాటంగా, యధేచ్ఛగా ఇసుక దందా చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి.ఇకనైన సంబంధిత రెవెన్యూ,పోలీస్ అధికారులు అక్రమదందా చేస్తున్న ఇసుకాసురులపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరముందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

